## నరసింహస్వామికి వేడుకగా తిరుప్పావడసేవ



**నెల్లూరురూరల్, ఆగష్టు5 ప్రభాతవార్త** నెల్లూరురూరల్ మండలం నరసింహకొండపై వేంచేసి ఉన్న ఆదిలక్ష్మీదేవి సమేత శ్రీవేదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రావణ మాసోత్సవాలు వేడుకగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం వరలక్ష్మీవ్రతం, స్వామి జన్మతార స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధానార్చకులు భాస్కరాచార్యులు ఆధ్వర్యంలో మూలవర్లకు అభిషేకం, కళ్యాణం, తిరుప్పావడసేవ, సుదర్శన నారసింహయాగం తదితర పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఉభయకర్తలుగా వేమిరెడ్డి చినపెంచల్‌రెడ్డి కుమారుడు సురేంద్రరెడ్డి తదితర కుటుంబసభ్యులు వ్యవహరించారు. ఆలయ చైర్మెన్ వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, ముఖ్యకార్యనిర్వహణాధికారి గిరిక్రిష్ణ తదితర ధర్మకర్తలు, సిబ్బంది ఏర్పాట్లను సమీక్షించారు.

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ఎంప్లాయిమెంట్ ఆఫీస్‌లో నేడు జాబ్‌మేళా

**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 5 ప్రభాతవార్త** నెల్లూరు అయ్యప్పగుడి సమీపంలోని జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయంలో శనివారం జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధికల్పనాధికారి సురేష్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆపోలో ఫార్మసీ ప్రతినిధులు ఈ జాబ్‌మేళాలో పాల్గొని అర్హత కలిగిన యువతకు తమ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారన్నారు. 18 నుండి 30 సంవత్సరాలలోపు వయస్సుండి ఎం.ఫార్మసీ, బీ.ఫార్మసీ, డి.ఫార్మసీ, ఇంటర్, డిగ్రీ విద్యార్హతలు కలిగిన యువత ఈ జాబ్‌మేళాలో పాల్గొనేందుకు అర్హులన్నారు. ఇంటర్వ్యూకు హాజరయ్యేవారు విద్యార్హతల సర్టిఫికేట్లు, బ్యాంక్ అకౌంట్, ఆధార్, ఫోటోలతో హాజరుకావాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి ఆ ప్రకటనలో సూచించారు.

# భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీవ్రతం









**నెల్లూరు ఆగస్టు 5 ప్రభాతవార్త-హరనాధపురం** శ్రావణమాసం రెండవ శుక్రవారం వరలక్ష్మీ వ్రత పర్వదినాన్ని పురస్కరించుకుని నగరంలోని పలు అమ్మవారి ఆలయాలలో విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి ఆలయం, మూలాపేటలో వెలసియున్న శ్రీభ్రమరాంబికా సమేత శ్రీ మూలస్థానేశ్వరస్వామి ఆలయంతోపాటు స్టోన్‌హౌస్‌పేటలో వెలసియున్న శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో సామూహిక వ్రతాలు జరిగాయి. ప్రధానంగా నగరంలోని స్థానిక దర్గామిట్టలో వేంచేసియున్న శ్రీరాజరాజేశ్వరి దేవస్థానంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు వైభవంగా జరిగాయి. ఆలయాన్ని విద్యుత్‌దీప కాంతులు, వివిధ రకాల పుష్పాలతో శోభాయమానంగా అలకరించారు. శుక్రవారం ఉదయం 9గంటలకు పెద్దసంఖ్యలో మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించి తమ ఇష్ట దైవం శ్రీరాజరాజేశ్వరి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. అర్చక స్వాములు వ్రతంలో పాల్గొన భక్తుల గోత్రనామాలతో అమ్మవారికి పూజలు నిర్వహించి తీర్థప్రసాద వినియోగాలను అందజేశారు. వరలక్ష్మీ వ్రత పర్వదినం సందర్బంగా ఆలయ సహాయ కమీషనర్ వెండిదండి శ్రీనివాసులరెడ్డి, చైర్మన్ రత్నం జయరాం, ధర్మకర్తల మండలి సభ్యులు మాలేపాటి పద్మజ, నీళ్ళ పెంచలమ్మ, చెంగామణి గొండంశెట్టి దొరబాబు, మల్లు రావెమ్మోహన్ రెడ్డి, కొండా సతీష్‌రెడ్డి, భారతి,మానికల నాగమణి తదితరులు భక్తుల ఏర్పాట్లను పర్యవేక్షించారు. దేవస్థాన ప్రధాన అర్చకులు సురావర్జుల రఘురామమూర్తి, వేద పండితులు అవ్వారి వెంకట రామకృష్ణశర్మ, దేవస్థానం ఉప ప్రధాన అర్చకులు పాల్గొని అమ్మవారికి విశేషపూజలు, అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం సోమవరపు సూర్యనారాయణ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది.

## మర్డరిస్టు, రేపిస్టులకు పునరావాస కేంద్రం వైకాపా



**నెల్లూరు ఆగస్టు 5, ప్రభాతవార్త-వైద్యం** దేశంలోనే ఏ పార్టీలోని లేనివిధంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హంతకులకు, రేపిస్టులకు పునరావాస కేంద్రమని, రాష్ట్రంలో ఎక్కడ ఏ ఎన్నికలు జరిగినా ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ పేర్కొన్నారు. నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం విలేఖరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అబ్దుల్‌అజీజ్ మాట్లాడుతూ భారతదేశంలోనే వైసిపికి 151మంది ఎమ్మెల్యేలు ఉంటే అందులో 86మందిపైన సీరియస్ క్రిమినల్ కేసులు, అటెమ్ప్టమర్డర్, మర్డర్, మానభంగాలు, కిడ్నాప్‌ల కేసులు ఉన్నాయని, ఇది టీడీపీ చెప్పే మాటకాదని ఏడిఆర్ అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫామ్స్ అనే వెబ్‌సైట్‌లో చూస్తే 57 శాతం వారిపై క్రిమినల్ కేసులున్నాయని అబ్దుల్ వెల్లడించారు. ప్రజలు ప్రజాప్రతినిధుల వ్యక్తిగత క్యారెక్టర్‌ని చూసి, వారి గత చరిత్ర తెలుసుకుని ఓటు వేయాలని సూచించారు. కుల, మతాలను చూసి వేటు వేయకూడదని అప్పుడే రాష్ట్రంలోని ఏ కుటుంబానికి కూడా ఆర్థిక ఇబ్బందులు ఉండవన్నారు. గతంలో మాదవ్ రాజకీయ నాయకులపై మీసం తిప్పాడని అప్పుడు జగన్ ఆయనకి ఎంపి పదవిని కట్టబెట్టారని, ఆయనే నగ్నంగా ఆడవాళ్ళందరికీ చూపిస్తున్నాడని ఇప్పుడు ఎంపి మాదవ్‌కి జగన్ మరలా ఆయన చూపించిందానికి ఉప ముఖ్యమంత్రి పదవి ఇస్తావాని అజీజ్ ప్రశ్నించాడు. తక్షణమే ఎంపి గోరంట్ల.మాధవ్‌ని పదవి నుండి తొలగించి కఠిన చర్యలు తీసుకుని సీఎం పదవికి నాయ్యం చేయండి, లేదంటే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా అబ్దుల్ డిమాండ్ చేశాడు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన ఆజాదీకా అమృత్ మహోత్సవం కార్యక్రమం ప్రతి ఒక్కరు గర్వపడాల్సిన విషయమన్నారు. 75 ఏళ్ళు అనేకమంది ప్రాణ, మానాలు, ఆస్తులు త్యాగాలు చేశారని, మాజీ ముఖ్యమంత్రి బెడవాడ.గోపాల్‌రెడ్డి జన్మదినమని స్వాతంత్ర్యం కోసం పోరాడారని, అలాంటి మహోన్నతవ్యక్తి జన్మదినాన్ని అధికారులు అందరినీ పిలిచి చేయాల్సిన కార్యక్రమాన్ని ఒక ప్యూన్ చేత ఆయనకు పూలమాలను వేయించడం బాధాకరమైన విషయమన్నారు. దీనిని అధికారులు దీనిని లాంఛనంగా చేయాలని హితవు పలికారు. ఎమ్మెల్యే, మంత్రులు పోయి జెండా ఎగురవేయడం కాదన్నారు. కృష్ణపట్నం పోర్టు దగ్గర ఆయిల్ కంపెనీలో ఒక లారీ డ్రైవర్ కరెంటు షాకుకు గురై మరణిస్తే, అక్కడ ఉన్న లారీ డ్రైవర్లంతా ఏకమై ఆ కంపెనీ యాజమాన్యాన్ని నష్టపరిహారం చెల్లించమని అడిగే దానికి పోతూంటే అత్యుత్సాహంగా ఆ ప్రాంత ఎస్సై శివరామక్రిష్ణారెడ్డి నేను ఒక్కసారి చెపితే వందసార్లు చెప్పినట్లేనని కల్పించుకుని యాజమాన్యానితో తాను మాట్లాడతానని, అతి తక్కువ నగదును బాధిత కుటుంబానికి అందించేందుకు సిద్దమైయ్యాడన్నారు. దాంతో లారీ డ్రైవర్లు ఒప్పుకోకపోవడంతో మీరెక్కువ మాట్లాడితూ అరెస్టు చెస్తానని అనడంతో మీరు అరెస్టు చేసేంది ఏదంటూ తామే పోలీసుస్టేషన్‌కు వచ్చి అరెస్టు అవుతామని, దాదాపు 200 మంది పోలీసుస్టేషన్ లోపలికి వాళ్ళంతట వాళ్ళే వెళ్ళడం జరిగిందన్నారు. పోలీసులు వాళ్ళ పరిధిలో వాళ్ళు పనిచెస్తే బాగుంటుందని హితవు పలికారు .టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జెన్ని.రమణయ్య, నెల్లూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి చేజర్ల.వెంకటేశ్వర్లురెడ్డి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శి గంగాధర్, ఊరందూరు.సురేంద్రబాబు, మేకల.నరేంద్రరెడ్డి, ఈదర.శ్రీనివాసులు, ఉయ్యాల.జగన్‌మోహన్, వెంకటశేషయ్య, అస్లాం, సాభిర్‌ఖార్, ఆషిక్‌అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయం వ్యవస్థ అద్భుతమైనది



**వెంకటాచలం, ఆగస్టు 5, ప్రభాతవార్త :** భారతదేశ చరిత్రలో సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల ఇంటి ముంగిట చేర్చిన ఘనత వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని అనికేపల్లి గ్రామంలో శుక్రవారం రూ. 80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, సచివాలయం, విలేజ్ క్లినిక్ భవనాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు సచివాలయం వ్యవస్థ ద్వారా రైతులకు వ్యవసాయ విత్తనాలు, ఎరువులు, రైతు భరోసా కేంద్రం ద్వారా ప్రతి వ్యక్తి ఆరోగ్యవంతమైన జీవితం గడిపేందుకు విలేజ్ క్లినిక్‌ల ద్వారా మూడింటిని అనుసంధానం చేసుకుని ఒక పంచాయతీలో ఏర్పాటు చేసి ప్రజలకు సేవలందించడం మరపురానిదన్నారు. ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. అనికేపల్లి పంచాయతీలో రూ.12 కోట్లతో ఇప్పటివరకు అభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనేక మంది ముఖ్యమంత్రులను చూశాము.. ఎవ్వరూ పరిపాలన చేయని విధంగా ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారన్నారు. నూతనమైనటువంటి అభివృద్ధి సంక్షేమం సమాజంలో అవసరమని గుర్తించి సమాజంలో కీలకమైన మార్పులు తీసుకురావాలని ఆలోచించి సచివాలయ సిబ్బందిని నియమించి ఒకే విడతలో 1.3 లక్షల ఉద్యోగాలు ఇప్పించి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. నాణ్యతా ప్రమాణాతో కూడిన విత్తనాలు నకిలీ విత్తనాలకు తావు లేకుండా రైతులకు అవసరమైన మేర అన్ని కార్యక్రమాలు అందజేయడం జరుగుతుందన్నారు. సచివాలయ సిబ్బందితో పాటు వారు విధులు నిర్వర్తించేందుకు ప్రతి సచివాలయం పరిధిలో రూ.1 కోటితో పరిపాలన సాగించేందుకు భవనాలను పూర్తి చేసి పరిపాలన సాగించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అనికేపల్లి గ్రామంలో కోడూరు ప్రతీప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా మహిళలు హారతులతో మంత్రికి స్వాగతం పలికారు. వ్యవసాయ శాఖ అధికారులు, తహసీల్దారు నాగరాజు, ఎంపీడీవో సుస్మితారెడ్డి, జిల్లా వైకాపా అధికార ప్రతినిధి వెంకటశేషయ్య, కనుపూరు కోదండరామిరెడ్డి, రాజానాయుడు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధుల జీవితాలు ఆదర్శప్రాయం





**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 5 ప్రభాతవార్త** స్వాతంత్ర సముపార్జనకై పోరాడిన త్యాగధనుల జీవితాలు ఆదర్శప్రాయమని...నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు పిలువునిచ్చారు. స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తవుతున్న నేపధ్యంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాలలో భాగంగా ఐదవ రోజైన శుక్రవారం నెల్లూరులోని కస్తూర్బా కళాక్షేత్రంలో జరిగిన నాటకప్రదర్శనలు.ఏకపాత్రాబినయాలకు కలెక్టర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. దేశభక్తిని ప్రబోధించేలా వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు..ఏకపాత్రాభినయాలను కలెక్టర్ తన పిల్లలతో సహా తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాలు జిల్లావ్యాప్తంగా ఈనెల 1 నుండి నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇప్పటివరకు జరిగిన నాలుగు రోజుల కార్యక్రమాలు గ్రామగ్రామానా దేశభక్తిని పెంచేదించేందుకు...జాతీయవాదాన్ని పెంచేందుకు..మరుగునపడ్డ అమరవీరులను వెలుగులోకి తెచ్చేందుకు ఎంతగానో ఉపయోగపడ్డాయన్నారు. ఐదవరోజైన శుక్రవారం జిల్లాస్థాయిలో కస్తూర్బా కళాక్షేత్రంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో స్వాతంత్ర పోరాటాల ఘట్టాలను విద్యార్థులు కళ్ళముందు ఆవిష్కరించిన తీరు అద్భుతమని కొనియాడిన కలెక్టర్ ఆగస్టు 15 వరకు కొనసాగే కార్యక్రమాలను తెలియజేస్తూ జిల్లా ప్రజలు ఈ కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనాలన్నారు. ముఖ్యంగా ఆగస్టు 13 నుండి 15 వరకు ఇంటింటా జాతీయ పతాకం ఎగురువేసే కార్యక్రమం పక్కాగా నిర్వహించాలన్న ఆయన ఇందుకు అవసరమైన జాతీయ పతాకాలను గ్రామ-వార్డు సచివాలయాల ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు పేరుతో ఏర్పాటైన నెల్లూరుజిల్లా అజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకల్లో దేశంలోనే ముందుండేలా చర్యలు తీసుకోవాలని చక్రధర్‌బాబు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కాగా ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, నెల్లూరు నగరపాలకసంస్థ కమీషనర్ దామలచెరువు హరిత, జిల్లాపరిషత్ సీఈఓ వాణి, మెప్మా పీడీ రవీంద్ర, ఏపిఎంఐపీ పీడీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పంటపాళెంలో విద్యుత్ శౌర్యంపై రైతులకు అవగాహనా సదస్సు



**ముత్తుకూరు, ఆగస్టు5, ప్రభాతవార్త:** ముత్తుకూరు మండలంలోని పంటపాళెం పంచాయతీలో శుక్రవారం విద్యుత్ శౌర్యంపై రైతులకు అవగాహనా సదస్సును విద్యుత్ విజిలెన్స్ పోలీస్ అధికారి జి. మధుసూదన్ నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు విద్యుత్ శౌర్యానికి పాల్పడితే కటిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అలాగే ట్రాన్స్‌ఫారాలు దొంగతనాలకు పాల్పడకూడని అన్నారు.మండలంలోని పలు పంచాయతీలలో దీనిపై అవగాహన సదస్సులు నిర్వహింస్తున్నామన్నారు..ఈకార్యక్రమంలో ట్రాన్స్‌కో ఎ.ఇ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## రాళ్లపాడు ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించిన రైతుసంఘం నాయకులు



**కందుకూరు, ఆగస్టు5, ప్రభాతవార్త** రాళ్లపాడు ప్రాజెక్టు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకునేందుకు వివిధ రాజకీయ పక్షాల నేతలు శుక్రవారం ప్రాజెక్టు ప్రాంతాన్ని పరిశీలించారు.భారత్ కిసాన్ సభ జాతీయ అధ్యక్షులు రావుల వెంకయ్య,జిల్లా కార్యదర్శి దామా అంకయ్య,నియోజకవర్గ కార్యదర్శి బి.సురేష్‌బాబు కుడికాలువ ప్రాంతాన్ని సందర్శించారు. పలువురు రైతులతో మాట్లాడారు.నీరు రాక వారుఎదుర్కొంటున్న ఇబ్బందులను నేతలకు వివరించారు.ప్రాజెక్టు నిర్వహణ ప్రభుత్వ భాద్యతని అయితే అధికారులు చేస్తున్న తప్పిదాల వల్ల సకాలంలో సాగుకు నీరు అందించలేకపోతున్నారన్నారు.కొంతమంది ప్రాజెక్టులో చేపలపెంపకానికి పూనుకోవడంతో ఈ పరిస్థితి దాపరించిందని నేతలకు వివరించారు.ఈ బృందంలో రైతు నాయకులు కాకుమాని మాధవరావు,సీపిఐ నాయకులు బాలకోటయ్య,రమణయ్య,ఆనంద మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వేడుకగా వరలక్ష్మీ వ్రతం



**బుచ్చి ఆగష్టు 5 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి సన్నిధిలో వేడుక వరలక్ష్మీ వ్రతాన్ని ఆచారించారు.మహిళలు సామూహికంగా ఈ వరలక్ష్మీ వ్రతాన్ని చేశారు. మహిళలు విశేషంగా పాల్గోని వ్రతాన్ని ఆచరించగా ఆలయ అర్చకులు అత్యంత భక్తిశ్రద్దల నడుమ అమ్మవారికి పూజలు చేశారు.పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్ద ప్రసాదాలు అందజేశారు.కార్యక్రమాలను ఆలయ కమీటి వారు పర్యవేక్షించారు.

## వేడుకగా సామూహిక వరలక్ష్మీ వ్రతం



**సంగం ఆగష్టు 5 ప్రభాతవార్త** సంగంలోని శ్రీకామాక్షిసమేత సంగమేశ్వరస్వామి వారి సన్నిధిలో రెండో వ శుక్రవారంమహిళలు అత్యంత భక్తి శ్రద్దల నడుమ సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని చేశారు.అమ్మవారిని ఆవాహన చేసుకొని మహిళలు అత్యంత భక్తి శ్రద్దల నడుమ వరలక్ష్మీ వ్రతాన్ని ఆచారించారు.మహిళలు పెద్దఎత్తున పాల్గోని అత్యంత నియమనిష్టలతో ఈ వ్రతాన్ని ఆచారించారు.పూజా కార్యక్రమం అనంతరం అర్చకులకు తీర్ద ప్రసాదలు అందజేశారు.

# దర్గాలో పారిశుద్ధ్య పనులు పరిశీలన



**నెల్లూరు కార్పొరేషన్, నెల్లూరుటౌన్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** రొట్టెల పండుగ నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా బారాషహీద్ దర్గాలో పారిశుధ్య పనులను వేగవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ డి.హరిత అధికారులను ఆదేశించారు. బారాషహీద్ దర్గా ప్రాంగణంలో జరుగుతున్న రొట్టెల పండుగ నిర్వహణ ఏర్పాట్లను అధికారులతో కలిసి కమిషనర్ శుక్రవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రాంగణంలో శాశ్వతంగా నిర్మించిన మరుగుదొడ్ల పారిశుధ్య నిర్వహణను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని సూచించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చే వాహనాలకు తగిన పార్కింగ్ సౌకర్యం కల్పించి పండుగ దినాలలో నగరవ్యాప్తంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ జరిగేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న వివిధ ప్రాంతాల్లోని పార్కింగ్ ప్రదేశాలను కమిషనర్ పరిశీలించారు. రొట్టెల పండుగ జరిగే స్వర్ణాల చెరువు తీరంతో పాటు దర్గా పరిసర ప్రాంతాలు, రోడ్డు మార్గాల్లో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. పండుగ ప్రాంగణంలో వివిధ విభాగాలను సూచించే సూచికలను విస్తృతంగా ఏర్పాటు చేసి భక్తులకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దాలని కమిషనర్ కోరారు. దర్గా ప్రాంగణంలో అవసరమున్న అన్ని విభాగాల్లో బారికేడ్లను ఏర్పాటు చేసి భక్తుల మధ్య తొక్కిసలాట జరగకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రొట్టెలు మార్చుకునే స్వర్ణాల చెరువును అత్యంత పరిశుభ్రంగా ఉంచి, నీటిని నిరంతరం శుద్ధి చేస్తూ ఉండాలని అధికారులకు పేర్కొన్నారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నిర్మిస్తున్న పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అమరేంద్రనాథ్‌రెడ్డి, ఇంజనీరింగ్ విభాగం అధికారులు సంజయ్, శేషగిరిరావు, చంద్రయ్య, శానిటరీ సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న గ్రామ దేవత నాగవరపమ్మ దేవస్థానంలో శ్రావణ మాసంలో వచ్చే వరలక్ష్మి వ్రతం సందర్భంగా అమ్మవారికి సాంప్రదాయబద్దంగా పూజలు నిర్వహించారు. అనంతరం పల్లకి సేవ కార్యక్రమాన్ని సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జగనన్న లేఔట్లు పరిశీలన



**కందుకూరు టౌన్, ఆగస్టు5, ప్రభాతవార్త:** పట్టణంలోని వరాల సాయినగర్, మహదేవపురం నందుగల జగనన్న నగర్ హౌసింగ్ లేఔట్లను ఆర్డీవో సుబ్బారెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ అన్ని లేఔట్లలో సుమారు 500లకు పైగా బేస్ మెంట్కు మించి గృహాలు కట్టుకున్నట్లు తెలిపారు. ఇళ్లనిర్మాణం చక్కగా నాణ్యతతో జరుగుతుందని సంతృప్తి వ్యక్తం చేశారు. సదరు లేఔట్ల నందు శాశ్వత ప్రాతిపధకిన విద్యుత్ను కూడా సరఫరా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే ఇళ్ల నిర్మాణం చేపట్టిన వారికి ప్రభుత్వం రూ 1.80లక్షలు వారి ఖాతాలో జమ చేసినట్లు ఆర్డీవో తెలిపారు. అలాగే ఎస్హెచ్జి గ్రూపుల ద్వారా ఇళ్లనిర్మాణానికి సంబంధించి రూ.35వేలు ఇస్తున్నట్లు తెలిపారు. వచ్చేది వర్షాకాలం కాబట్టి లబ్ధిదారులందరూ త్వరితగతిన పూర్తిచేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈ, ఏఈ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## 'రాసలీల' పార్టీ వైసీపీ

**నెల్లూరు ఆగస్టు 5, ప్రభాతవార్త-వైద్యం :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాసలీల పార్టీలాగా ఉందని, అందుకు నిదర్శనం ఎంపి గోరంట్ల మాధవ్ లాంటి వారు చేస్తున్న గుజుప్సాకరంగా మహిళలు సిగ్గుతో తలదించుకునేలా ప్రవర్తించడమేనని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు పనబాక.భూలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని ఆమె నివాసంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా భూలక్ష్మి మాట్లాడుతూ ఎంపి అయి ఉండి సభ్యసమాజం తలదించుకునేలా వీడియోలు చేయడం దారుణమన్నారు. సీఎం జగన్ సభల్లో అక్కలు, చెల్లెమ్మలు అంటూ మాట్లాడడం కాదని వారిపై




జరిగే అరాచకాలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన కనీస బాధ్యత లేదాని ప్రశ్నించారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా, అత్యాచారాలు, దాడులు జరిగినా వైకాపా కొనసాగుతున్న మహిళా నేతలకు కనిపించావాని ఆమె సూటిగా ప్రశ్నించారు. ఆడబిడ్డలకు ఏ కష్టం వచ్చినా అన్న ముందు వస్తాడు అని రోజా ఏమైపోయిందని మండిపడ్డారు. మహిళలు అత్యాచారాలకు గురైతే తల్లి పెంపకాన్ని తప్పుపట్టిన హోంమంత్రి వనిత దీనిపై మాట్లాడకపోవడం అసహ్యంగా ఉందన్నారు. అంబటి.రాంబాబు, అవంతి.శ్రీనివాసులు అరగంట, గంట అంటూ మహిళలను సామాజిక మాధ్యమాల్లో వేధించినప్పుడు వైసీపీ మహిళా ఎమ్మెల్యేలు, మంత్రులు చూస్తూ ఊరుకోవడం బాధాకరమన్నారు. మహిళా కమిషన్ వాసిరెడ్డి.పద్మ అంబటి.రాంబాబుది ఎలాంటి తప్పులేదని సర్టిఫికేట్ ఇవ్వడం చూస్తూంటే ఆమెను మరోలా అర్థం చేసుకోవాల్సి వస్తోందన్నారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే వారికి కీలక పదవులను జగన్ కట్టపెట్టడం నీచంగా ఉందన్నారు. ఆడవారిని లైంగికంగా వేధిస్తున్న గోరంట్ల.మాధవ్ని బర్తరఫ్ చేయాలని పనబాక డిమాండ్ చేశారు.

## తెలుగుజాతి గర్వించదగ్గ మహనీయుడు బెజవాడ



**బుచ్చి ఆగష్టు 5 ప్రభాతవార్త:** మాజీ గవర్నర్ బెజవాడ గోపాల్రెడ్డి జయంతి కార్య క్రమాన్ని నగరపాలక చైర్పర్స న్మోర్ల సుప్రజ కౌన్సిలర్లు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బెజవాడ గోపాల్ రెడ్డి పార్కువద్ద నున్న ఆలయ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా చైర్పర్సన్ మోర్ల సుప్రజ మాట్లాడుతు భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఆజాదీకా అమృత్ మహోత్సవాలు జరుపుకోవడం ఆనందదాయకమని అన్నారు. స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న మహోన్నత వ్యక్తి బెజవాడ గోపాల్రెడ్డిది బుచ్చిరెడ్డిపాలెం కావడం మనమందరం గర్వంచదగ్గ విషయమని అన్నారు. తెలుగుజాతి గర్వంచదగ్గ మహనీయుడు బెజవాడ గోపాల్రెడ్డి అని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో వవ్వేరు బ్యాంకు చైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డి, బుచ్చిరూరల్ బ్యాంకు చైర్మన్ మేనకూరు సీతారామిరెడ్డి, ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, ఎంపిడిఒ నరసింహరావు, కౌన్సిలర్లు రాచూరు సత్యనారాయణ, జూగుంట కళ్యాణ్, కె యానాదిరెడ్డి, పుట్లా లక్ష్మీకాంతమ్మ, చీర్ల ప్రసాద్యాదవ్, కంతా అనంతమ్మ, బిట్రగుంట ప్రమీలమ్మ, తాళ్ల వైష్ణవి, మోర్ల జయంతి, శ్రీదేవి, నస్రీన్, రహమత్భాషా, కోప్షన్ సభ్యులు షేక్ అల్లాబక్షు, నాయకులు కోదూరు మధుసూదన్రెడ్డి, మోర్ల భరత్కుమార్, మైనార్టీ నాయకులు షేక్ అల్లాబక్షు, కోటంరెడ్డి శ్రీకాంత్రెడ్డి, పఠాన్ మహబూభాషా, బట్ట ప్రళిక, తదితరులు పాల్గోన్నారు.

## డాక్టర్ రామస్వామి కుమార్తె సుఖ్యాతి పుట్టిన రోజుకు అన్నదానం



**కావలి, ఆగస్టు 5 ప్రభాతవార్త:** కావలి పట్టణంలోని కందుకూరి మల్టీ స్పెషాలిటీ వైద్యశాల చైర్మన్, ప్రముఖ ఆర్థో నిపుణులు మంచిగంటి రామస్వామి కుమార్తె సుఖ్యాతి పుట్టిన రోజుని పురస్కరించుకొని శుక్రవారం కావలి బుడమగుంట గిరిజన ప్రాంత ంలో 150 మంది పేదలకు అన్నదాన ంతో పాటు స్వీట్స్, కూల్డ్రింక్స్, పండ్లు అందజేసి పేదల ప్రశంసలు అందుకున్నారు. కావలి సంయుక్త సేవా సంస్థ ద్వారా డాక్టర్ రామస్వామి పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సంస్థ గౌరవ సభ్యులు, విశ్రాంత అధ్యాపకులు యం.వి.యన్.ప్రసాదరావు, యం.అజిత్బాబు, వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర, పొట్టెయ్య, శ్రీను తదితరులు పాల్గొని మాట్లాడారు. డాక్టర్ రామస్వామి మంచికి, మానవత్వానికి మారు పేరు అన్నారు. పేదలకు ఇళ్లు నిర్మించడంతో పాటు ఎంతో మందికి ఉచిత వైద్యం అందించడంతో పాటు విద్యాదాతగా మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. పేద విద్యార్థుల్ని ఆదుకున్నారన్నారు. ఆయన చేస్తున్న సేవలు ఎంతైనా ప్రశంసనీయమన్నారు. సుఖ్యాతి పుట్టిన రోజుకు శుభాకాంక్షలు తెలిపారు.

## బిజెవైఎం ఆధ్వర్యంలో యువసంఘర్షణ యాత్ర

**వింజమూరు, ఆగస్ట్5, ప్రభాతవార్త:** బిజెవైఎం ఆధ్వర్యంలో జరుగుతున్న యువసంఘర్షణ యాత్ర శుక్రవారం వింజమూరుకు చేరుకుంది. రాష్ట్ర బిజెవైఎం కార్యదర్శి మెట్టా వంశీకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన యువసంఘర్షణ యాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్నాటి ఆంజనేయరెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడి ఆధ్వర్యంలో దేశంలో సుపరిపాలన అందుతుందన్నారు. బిజెవైఎం నిర్వహిస్తున్న యువసంఘర్షణ యాత్రలో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ యాత్ర ముఖ్యఉద్దేశం యువతలో దేశభక్తిని పెంపొందించడమేనన్నారు. రాష్ట్రంలో 2019లో ఏర్పడిన వైసిపి ప్రభుత్వం నిరుద్యోగ యువత ఆశలపై నీళ్ళు చల్లిందన్నారు. ఉపాధ్యాయ , పోలీసు ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న ప్రభుత్వం మాట నిర్వీర్యం అయ్యిందన్నారు. రాష్ట్రంలో ఉపాది అవకాశాలు లేక ఇతర రాష్ట్రాలవైపు ప్రజలు వెళుతున్నారన్నారు. రాష్ట్రంలో ఎన ్నడూ లేనివిధంగా రైతు పంట విరామం ప్రకటించే విధంగా వచ్చిందన్నారు. కౌలు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, మహిళలకు రక్షణ ప్రశ్నార్ధకంగా మారిందన్నారు. రాష్ట్రంలో ప్రాజెక్టుల పురోగతి లేదన్నారు . రాజధాని అభివృద్ధి లేదని, మౌళిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రస్తుత ప్రభుత్వ పాలన పప్పు, బెల్లం పంచుకుంటూ ఇదే సంక్షేమమంటూ కాలం గడుపుతున్నారన్నారు. ఈ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు పూసలపాటి సురేష్, బిజెవైఎం జిల్లా నాయకులు యశ్వంత్సింగ్, బిజెపి జిల్లా నాయకులు పులివర్ల వెంకటనారాయణరెడ్డి, నియోజకవర్గ బిజెవైఎం నాయకులు మనం హరీష్, శ్రీరాం శ్రీనివాసులు, కదిరి వెంకట్రావ్, మెంటా రమేష్ , దినేష్రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నిరాదారమైన ఆరోపణలు చేసిన దేవేంద్రరెడ్డిని కఠినంగా శిక్షించాలి



**కావలి, ఆగస్టు 5 ప్రభాతవార్త:** ఎన్టీఆర్, నారా చంద్రబాబునాయుడు కుటుంబాలపై నిరాదారమైన తప్పుడు పోస్టులు పెట్టిన గుర్రంపాటి దేవేంద్రరెడ్డిని వెంటనే కఠినంగా శిక్షించాలని తెలుగుదేశం పార్టీ మహిళా నేతలు, నాయకులు డిమాండ్ చేశారు. కావలి వన్టౌన్ పోలీస్ స్టేషన్లో శుక్రవారం దేవేంద్రరెడ్డిపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి మాట్లాడారు. మాజీ మంత్రి నారా లోకేష్ ప్రతిష్టను దెబ్బతీసేలా సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టి సమాజాన్ని తప్పుదోవ పట్టించడం నీచ సంస్కృతికి దర్పణమన్నారు. కుటుంబ సభ్యుల, రాజకీయ సమూహాల మధ్య శతృత్వాన్ని పెంచి పోషించాలన్న కుట్రతో గుర్రంపాటి దేవేంద్రరెడ్డి సోషల్ మీడియాలో అవమానకరమైన, మనోభావాలు దెబ్బతీసే విధంగా పోస్టు పెట్టారన్నారు. ఇతనని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలన్నారు. ఎన్టీఆర్ కుమార్తె ఉమామహేశ్వరి అనారోగ్య కారణాల వల్ల ఆత్మహత్య చేసుకుందన్నారు. పిన్ని అయిన ఉమామహేశ్వరి పట్ల నారా లోకేష్ వత్తిడికి గురిచేశాడని అసత్య ప్రచారాలు చేయడం దుర్మార్గమన్నారు. వైసిపి అగ్రనేతలు దేవేంద్రరెడ్డి చేసిన అసత్య ప్రచారానికి వంతపాడుతూ అవాకులు చెవాకులు పేలడం దుర్మార్గమన్నారు. వైసిపి నాయకులు విజయసాయిరెడ్డి, నాయకురాలు లక్ష్మీపార్వతిలు విమర్శలు బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు. ఎంపి గోరంట్ల మాధవ వెంటనే రాజీనామా చేసి తన నిజాయితీని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గుత్తికొండ కిషోర్బాబు, జ్యోతిబాబురావు, గుంటుపల్లి రాజ్కుమార్ చౌదరి, మొగిలి కల్లయ్య, పూడిపర్తి మురళి, చిత్తాబత్తిన మాల్యాద్రి, వేణు, నారాయణ, నాగేశ్వరరావు, హరిబాబు, తిరుపాలు, అనిల్, మాల్యాద్రి, రవి, నాగేంద్ర, మహిళా నేతలు మందా రమణమ్మ, చల్లా మౌనిక, పద్మ, రాధమ్మ, లక్ష్మి, కుమారి, శ్రీలక్ష్మి, తదితర నాయకులు పాల్గొని మాట్లాడారు.

## ప్రాథమిక పాఠశాలల విలీనం ఆపాలి




**కావలి, ఆగస్టు 5 ప్రభాతవార్త:** ప్రాథమిక పాఠశాలల విలీనం ప్రక్రియను వెంటనే రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ నేతలు డిమాండ్ చేశారు. 117 జీవోను రద్దు చేయాలన్నారు. ఎస్ఎఫ్ఐ కావలి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా, నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయ సూపరిండెంట్కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కావలి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పి.అజయ్కుమార్, డి.సూర్యప్రకాష్లు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించడంలో ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నప్పటికీ పూర్తి స్థాయిలో పాఠ్య పుస్తకాలు అందించలేదన్నారు. 3,4,5 తరగతులు హైస్కూలులో విలీనం చేయడాన్ని నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. పాత పద్ధతిలోనే ప్రాథమిక పాఠశాలలు కొనసాగించాలన్నారు. జీవో నెం.77ని రద్దు చేసి పిజి విద్యార్థులకు విద్యాదీవెన, వసతి దీవెన పథకాలను అమలు చేయాలన్నారు. ఈ పథకాల బకాయిలు వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు పి.పెంచల నరసింహం, వై.కృష్ణమోహన్, మోతే సాయి, ఎస్ఎఫ్ఐ నాయకులు ఉదయ్, బోగిశెట్టి వినయ్, సాయి, రాకేష్, మణికంఠ, లక్ష్మినారాయణ, రాజేష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## శిశువు జన్మించిన వెంటనే ముర్రుపాలు పట్టించాలి



**నెల్లూరుటౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త:** శిశువు జన్మించిన అర్ధగంట లోపు తల్లి ముర్రుపాలు పట్టించడం శ్రేష్టమని నెల్లూరు అర్బన్ సిడిపిఒ వి.బి అనురాధ పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా నెల్లూరు అర్బన్ పరిధిలోని గాంధీనగర్ సెక్టార్ రాంనగర్ 1,2ప్రాంతాల్లోని క్రాంతినగర్ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం జరిగిన తల్లిపాల వారోత్సవాలో అనురాధ పాల్గొన్నారు. శిశువుకు పాలుఇచ్చే సమయంలో ప్రశాం త వాతవరణంలో కూర్చొని తల్లి పాలు ఇవ్వాలన్నారు. పాలు బిడ్డకు ఇచ్చే సమయంలో తల్లికి మానసిక ఆనందం కలుగుతుందని అన్నారు. దీనివలన బిడ్డకు, బిడ్డకు ఎడం ఉంటుందని అన్నారు. అండాశయం, రొమ్ము క్యాన్సర్ దరి చేరదన్నారు. బిడ్డకు పాలు ఇచ్చే ముందు తల్లి ఆప్రదేశాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. శిశువుకు జన్మించిన ఆరు నెలల వరకు తల్లి తప్పనిసరిగా బిడ్డకు పాలు ఇవ్వాలని సూచించారు. శిశువుకు డబ్బాపాలు పట్టిచవద్దని తల్లి పాలు ఎంతో ముద్దు అని అన్నారు. వెంకటగిరి సిడిపిఒ షేక్.శంషాద్బేగం ఆద్వర్యంలో వెంకటగిరి ప్రాజెక్టు పరిధిలోని గొల్లపల్లి అంగన్వాడీ కేంద్రంలో ఆమె పాల్గోని తల్లులకు పలు సలహాలు, సూచనలు ఇస్తూ అవగాహన కల్పించారు. తల్లిపాలు, ముర్రు పాలల్లో రోగనిరోధకశక్తి అధికంగా ఉండటంతో పాటు జ్ఞాపకశక్తి ఎక్కువగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో సూపర్వైజర్ ఎ.రాజేశ్వరీ, కార్యకర్తలు, సహాయకులు, తల్లులు, ఎం.ఎస్.కె.ఎం, ఆశ వాలంటీరీ తదితరులు పాల్గోన్నారు.

## కలెక్టరేట్ వద్ద జరుగు ధర్నాను విజయవంతం చేయండి

**కందుకూరు టౌన్, ఆగస్టు5, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీన నెల్లూరు జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని ఆ శాఖ కందుకూరు జోన్ కన్వీనర్ ఎస్డి మునీర్బాషా, కో కన్వీనర్లు జె.శ్రీనివాసులు, ఖాదర్బాషాలు, ఎ.వెంకటేశ్వర్లు కోరారు. వందరోజుల ఉద్యమ కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యల పరిష్కారం కొరకు కలెక్టరేట్ వద్ద జరుగు ధర్నాకు ఏపిటిఎఫ్ కార్యకర్తలు, నాయకులు, సభ్యులు, ఉపాధ్యాయులు జోన్ పరిధిలోని అన్ని మండలాల నుంచి హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ నాయకులు గురునాధ్శర్మ, తలారి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## దేశం ఎప్పటికి ఋణపడి ఉండే స్వాతంత్ర్య సమరయోధులు




**జలదంకి, ఆగస్టు5, ప్రభాతవార్త:** ఎందరో వీరుల త్యాగఫలం మనం నేడు అనుభవిస్తున్న స్వాతంత్ర్యం, ఎందరో మహానుభావులు అందులో మన తెలుగువారు కూడా తమదైన శైలిలో ముద్ర చరిత్రపుటలోకి ఎక్కారు. బహుభాషావేత్త ఆంధ్ర రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రి డాక్టర్ బెజవాడ.గోపాలరెడ్డి మన తెలుగువాడు కావడం గర్వకారణంగా చెప్పవచ్చని ఎంపిడిఒ ఆదినారాణ అన్నారు. ఆజాద్కా అమృతోత్స వంలో భాగంగా స్తానికి కార్యాలయంలో గోపాలరెడ్డి స్మరించుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎం.పి.డి.ఒ మాట్లాడుతూ పదకొండు భాషల్లో పండితుడైనా గోపాలరెడ్డి అనేక రచనలు కూడా చేశారన్నారు. స్వాతంత్రోద్యమంలో గాందీజీ పిలుపు నందుకొని జైలుపాలైన ఉదంతాన్ని గుర్తుచేసుకున్నారు. మన మనవారి త్యాగాలను ఎపుడూ స్మరించుకుంటూ నేటి తరానికి తెలియ జెప్పాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. ఈకార్యక్రమంలో ఎం.ఇ.ఒ శ్రీధర్, ఎ.పి.ఒ శ్యామల, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ సత్యం, సిబ్బంది, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యువ సంఘర్షణ యాత్రకు జలదంకిలో ఘన స్వాగతం



**జలదంకి, ఆగస్టు5, ప్రభాతవార్త:** ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న జగన్మోహన్రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈనెల 2న తిరుపతిలో ప్రారంభమైన ఆపార్టీ రాష్ట్ర యువమోర్చాచేపట్టిన యువసంఘర్షణ యాత్ర శుక్రవారం జలదంకికి విచ్చేసింది. కలిగిరి మండలం నుంచి యాత్ర జలదంకిలోకి ప్రవేశించగానే మండల బి.జె.పి అధ్యక్షుడు మారెళ్ళ బ్రహ్మారెడ్డి అద్వర్యంలో 9వ మైలు సెంటర్లో ఘన స్వాగతం పలికారు. భారత్మాతాకిజై అంటూ పార్టీ జండా రెపరెపల మధ్య నినాదాలతో కార్యకర్తలు నేతలు ముందుకు సాగారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లోకి విచ్చేసిన ర్యాలీకి పూలవర్షం, బాణాసంచా పేళుళ్ళ మధ్య స్వాగతించారు. నేతలు వద్దే.శ్రీనాద్రెడ్డి, ఎం.పి.టి.సి కుట్టుబోయిన మాధవరావు యాదవ్ల ఆద్వర్యంలో యా త్ర బృందంలోని నేతలను పూలమాలలు, దుశ్శాలువాలలో సన్మానించారు. ముఖ్యంగా మహిళా కార్యకర్తలు ప్లకార్డులతో నినాదాలు చేసిన విధం ఎంతగానో ఆకర్షించింది. ఎపుడూ లేనంతగా పార్టీ శ్రేణులు మండలం నలుమూలలనుంచి తరలివచ్చిన తీరు నాయక గణంలో కొత్త జోష్ నింపినట్లయింది. అనంతరం ర్యాలి కావలికి తరలింది. కార్యక్రమంలో సీనియర్ నేత హనుమారెడ్డి బందారు. తిరుపతిరెడ్డి బి.జె.వై.ఎం నేతలు రాకేష్రెడ్డి, ముడి.కిషోర్రెడ్డి, కమతం.బాలకోటయ్య, బలభద్ర.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రేషనలైజేషన్ జిఓ ఉపసంహరించుకోవాలి



**నెల్లూరుకలెక్టరేట్, ఆగస్టు 5 ప్రభాతవార్త:** వైద్యఆరోగ్యశాఖకు సంబంధించిన సబ్-సెంటర్ ఏఎన్ఎంలకు తీరని అన్యాయం జరిగేలా ప్రభుత్వం విడుదల చేసిన రేషనలైజేషన్ జీఓను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఏపిఎన్జిఓ అసోసియేషన్ జిల్లాశాఖ ఉపాధ్యక్షులు నందిమండలం ఆంజనేయవర్మ డిమాండ్ చేశారు. శుక్రవారం నెల్లూరు దర్గామిట్టలోని ఎన్జిఓహోమ్లో ఇందుకు సంబంధించి ఏర్పాటు చేసిన సమావేశంలో నందిమండలం ఆంజనేయవర్మ, ఏఎన్ఎం-హెచ్ఎస్-పీహెచ్ఎన్-సీహెచ్ఓ అసోసియే షన్ జిల్లా అధ్యక్షురాలు ఈ.కరుణమ్మ, మహిళా విభాగం చైర్పర్సన్ యు.చిన్నమ్మ, ఎన్జిఓ అసోసియేషన్ కోశాధికారి బలిజేపల్లి వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా మాట్లాడుతూ 1988 నుండి గ్రేడ్-2 ఏఎన్ఎంలుగా సేవలందిస్తున్న వారిని రేషనలైజేషన్ జీఓ మేరకు డీ గ్రేడ్ చేస్తూ గ్రేడ్-3గా సచివాలయాలలో నియమించడం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. సబ్-సెంటర్లలో ఎప్పటినుండో గ్రేడ్-2 ఏఎన్ఎంలుగా పనిచేస్తున్నవారిని గ్రేడ్-3గా డీగ్రేడ్ చేస్తూ సచివాలయ ఏఎన్ఎంలు నియమించడాన్ని తాము దారుణమైన చర్యగా భావిస్తున్నామన్న వారు ఈ నేపథ్యంలో ఇందుకు సంబందించిన రేషనలైజేషన్ జీఓను వెనక్కితీసుకోవాలన్నారు.

## నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలి



**బుచ్చి ఆగష్టు 5ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యాక్షులు విష్ణు డిమాండ్ చేశారు. తహసిల్దారు కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసిల్దారు శ్రీనివాసరావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విష్ణు మాట్లాడుతు గత కొంతకాలంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల విద్యార్డులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నూతన విద్యా విధానాన్ని రద్దు చేసి జగనన్న విద్యాదీవెన నగదు విద్యార్డుల అకౌంట్లలో వేయాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రేవంత్, అల్తాఫ్, షాన్వాజ్, తరుణ్, పవన్, సత్య , యాసిన్ , నాయబ్, ఇమ్రాన్, జమీర్ తదితరుల పాల్గోన్నారు.

## విజయదుర్గ ఆస్థాన పీఠంలో మాలేపాటి పూజలు



**కావలి రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త:** కావలి రూరల్ మండలం రాజువారిచింతలపాళెం గ్రామంలో వేంచేసి యున్న శ్రీ విజయదుర్గ ఆస్థాన పీఠంలో తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్చార్జ్ మాలేపాటి సుబ్బాపాయుడు వరలక్ష్మీవ్రతం సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు శ్రీ విజయదుర్గ ఆస్థాన పీఠం నిర్వాహకులు పత్రి వీరబ్రహ్మయ్యస్వామి మాలేపాటిని సాదరంగా ఆహ్వానించి తీర్దప్రసాదాలు అందజేశారు. అనంతరం మాలేపాటి పత్రి వీరబ్రహయ్యస్వామి, కొములపాటి రవికుమార్ ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా మాలేపాటి మాట్లాడారు. కావలి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వుండాలని అమ్మవారిని వేడుకున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి గోల్డ్ సిటీ అధినేత వేముల చెన్నకేశవనాయుడు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి బొగ్గవరపు శ్రీనివాసరావు, నాయకులు చవల రామకృష్ణ, గొట్టిపాటి రాము, శ్రీనివాసులురెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి బెజవాడ గోపాల్‌రెడ్డికి నివాళి



**బిట్రగుంట, ఆగస్టు 5 ప్రభాతవార్త** బోగోలు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం స్వాతంత్ర సమర యోధులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ బెజవాడ గోపాల్‌రెడ్డికి ఘనంగా నివాళులర్పించారు. ఆజాదికా అమృత మహోత్సవంలో భాగంగా బెజవాడ గోపాల్‌రెడ్డి చిత్రపటాన్ని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసి ఎంపిడివో నాసరరెడ్డి, తహశీల్దార్ లక్ష్మీనారాయణలు ఘనంగా నివాళులర్పించారు. బెజవాడ గోపాల్‌రెడ్డిని ఆజాదికా అమృత మహోత్సవంలో స్మరించుకోవడం చాలా శుభపరిణామమన్నారు. అటువంటి మహనీయులు చరిత్ర దేశానికి, రాష్ట్రానికి ఆదర్శమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ వెంకటయ్య, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అమ్మపాలు అమృతంతో సమానం



**సంగం ఆగష్టు 5 ప్రభాతవార్త** అమ్మ పాలు అమృతంతో సమానంఅని సంగం మండలంలోని దువ్వూరు అంగన్‌వాడీ సెంటర్‌లో సూపర్‌వైజర్ పద్మావతి తల్లులకు సూచించారు. దువ్వూరు అంగన్‌వాడీ సెంటర్‌లో జరిగిన తల్లిపాల వారోత్సవంలో వారు తల్లులకు పలుసూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ప్రతి తల్లి బిడ్డకు పాలు ఇవ్వాలని వారు చెప్పారు. బిడ్డకు ముర్రుపాలు ఇస్తే ఎంతో ఆరోగ్యంగా ఉంటారని ఆమె తెలిపారు. కొంతమంది తల్లులు బిడ్డలకు పాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసినందువల్ల వారు జీవితంలో రొమ్ముక్యాన్సర్ వంటి వాటిని ఎదుర్కోవలసి వస్తుందని చెప్పారు. తల్లి బిడ్డకు పాలు ఇచ్చే సమయంతో ఎంతో శుభ్రంగా ఉండాలని లేదంటే వారు అనారోగ్యం పాలు అయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. తల్లిపాలు త్రాగిన బిడ్డ ఎంతో ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. ఈకార్యక్రమంలో హైల్త్ సూపర్‌వైజర్ ప్రమీలమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు వాణీ, ఉషా, పర్వీన్, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## హౌసింగ్ లేఅవుట్లను పరిశీలించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్



**బిట్రగుంట, ఆగస్టు 5 ప్రభాతవార్త** బోగోలు మండలంలోని నుడా లేఅవుట్లలో నిర్మితమవుతున్న పక్కా గృహాల నిర్మాణాల్ని కావలి హౌసింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.వి.ఎస్.శర్మ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నుడా లేఅవుట్లతో పాటు అన్ని లేఅవుట్లలో పక్కాగృహాల నిర్మాణం చురుకుగా సాగేందుకు అన్ని శాఖల అధికారులు, మండల ఇన్‌చార్జ్‌లు, ప్రజాప్రతిని ధులు సహకరించాలని ఆయన సూచించారు. ఇప్పటికే మండలంలో వివిధ నిర్మాణాలలో వున్న పక్కా గృహాలను పరిశీలించి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట హౌసింట్ ఎఇ వెంకటయ్య, తదితర శాఖల అధికారులు వున్నారు.

## సహాయక బృందాలు గృహ నిర్మాణాల వేగవంతానికి చేయూతనివ్వాలి



**బిట్రగుంట, ఆగస్టు 5 ప్రభాతవార్త** బోగోలు మండలంలోని స్వయం సహాయక బృందాల గ్రూపులు పక్కా గృహం మంజూరైన పొదుపు సభ్యురాలికి వారి గ్రూపు నుండి 35 వేల రూపాయల వరకు ఆర్థికంగా రుణం మంజూరు చేసి తోడ్పాటునందించాలని కావలి హౌసింగ్ ఇఇ పి.వి.ఎస్.శర్మ ఆదేశించారు. మండల పొదుపు సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం ఎంపిడివో నాసరరెడ్డి, హౌసింగ్ ఎఇ వెంకటయ్యలతో కలిసి పొదుపు సమాఖ్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు మండలంలో ఎన్ని గ్రూపుల సభ్యులకు పక్కా గృహాలు మంజూరయ్యాయి, వారికి ఏ మాత్రం రుణ సదుపాయం ఇచ్చారు, వారు నిర్మాణాలు ప్రారంభించకపోవడానికి కారణాలు ఏమిటి అనే విషయాలపై ఆయన ఆరా తీశారు. ఇంటి నివేశన స్థలం మంజూరై పక్కాగృహం మంజూరైన పొదుపు గ్రూపు సభ్యురాలుకు పొదుపు సమాఖ్య సిబ్బంది తోడ్పాటునందిస్తే వారు కొంత వరకు ఇల్లు నిర్మించుకునేందుకు ఆర్థిక వెసులుబాటు వుంటుందని ఈ మేరకు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

## ఎమ్ఆర్‌పీఎస్ దీక్షకు సంఘీభావం తెలిపిన తెలుగుదేశం నేతలు



**కందుకూరు, ఆగస్టు5, ప్రభాతవార్త** ఎస్సీ రిజర్వేషన్లు ఎబిసిడిలుగా వర్గీకరించాలిన డిమాండ్ చేస్తూ ఎమ్ఆర్‌పిఎస్ చేస్తున్న దీక్షకు టిడిపి నేతలుమద్దతు పలికారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న దీక్షా శిబిరానికి టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు, మాజీ శాసనసభ్యులు దివి శివరాం వెళ్లారు. మద్దతు ప్రకటించారు. 2000సంవత్సరంలో చంద్రబాబు నాయుడు వర్గీకరణ చేసి మాదిగలకు న్యాయం చేశారని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణకు తాము మద్దతు ఉంటామనిచెప్పారు. భవిష్యత్తులో జరిగే ఎమ్ఆర్‌పిఎస్ ఉద్యమానికి తోడుగా నిలుస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు గోచిపాతల మోషే, చదలవాడ కొండయ్య, శ్రీను, శికామణి, సుకుమార్, ఎమ్ఆర్‌పిఎస్ నాయకు లు నరసింహారావు మాదిగ, దేవదాస్ మాదిగ, కాంతారావు, నరేష్, నవీన్ తదితరులు ఉన్నారు.

## నగర పంచాయతీ కార్యాలయంలో ఆజాదికా అమృత మహోత్సవం

**అల్లూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త** అల్లూరు నగర పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఆజాదికా అమృత మహోత్సవంలో భాగంగా కమిషనర్ పణికుమార్ ఆధ్వర్యంలో దేశభక్తిని పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత కార్యాలయంలో బడబాగ్ని ఆంజనేయరాజు చేత దేశభక్తిని పెంపొందించే ఏకపాత్రాభినయ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కమిషనర్ పణికుమార్ మాట్లాడుతూ దేశభక్తిని ప్రతి ఒక్కరు పెంపొందించుకోవాలన్నారు. ఈ నెల 13 నుండి 15వ తేది వరకు అల్లూరు మండలంలో ప్రతి ఇంటిపై జాతీయ జెండాని ప్రజలు ఎగురవేయాలన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశ ప్రధాని పిలుపు మేరకు ఆజాదికా అమృత మహోత్సవంలో అందరు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి ఎ.వివేక్‌నందకుమార్, అసిస్టెంట్ ఇంజనీర్ టి.వినోద్‌కుమార్, ఆఫీస్ సిబ్బంది, అల్లూరు సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో ఘనంగా వరలక్ష్మీవ్రతం



**కావలి రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త** కావలి నారాయణ పాఠశాల మెయిన్ బ్రాంచిలో శుక్రవారం పాఠశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో వరలక్ష్మీవ్రత పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవి అమ్మవారి ప్రతిమను ప్రత్యేకంగా తయారు చేసి పూలతో అలంకరించి పూజలు చేశారు. ఉపాధ్యాయులు అమ్మవారికి చీరలు, రవికెలు సమర్పించారు. వరలక్ష్మీవ్రతం సందర్భంగా పాఠశాలను మామిడి తోరణాలు, అరటిచెట్లతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం అందరికి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ తమ పాఠశాలలో ప్రతి సంవత్సరం వరలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా పలు పండుగలు, ముఖ్యమైన దినోత్సవాలు నిర్వహించి విద్యార్థులకు వాటి విశిష్టతను తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రావణ శుక్రవార వ్రతములు



**కందుకూరు, ఆగస్టు5, ప్రభాతవార్త** శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయాల్లో భక్తులు వరలక్ష్మీ వ్రతం ప్రారంభించారు. సామూహిత వ్రతాలు నిర్వహించారు. జనార్ధన స్వామి ఆలయ ప్రాంగణంలో చైర్మన్ బ్రహ్మానందం సమక్షంలో ఆలయ ఈవో భైరాగిచౌదరిఏర్పాటు చేసిన వరలక్ష్మీ వ్రత కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణంలోని కోదండరామస్వామి దేవస్థానం నందు వ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్యవైశ్య మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మురహరిశెట్టి వెంకట సుబ్బా రావు, పలువురు ఆర్యవైశ్య పెద్దలు పాల్గొన్నారు.

## సీసీఆర్‌సీ కార్డుల వలన అనేక ఉపయోగాలు



**కోవూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త :** జిల్లాలోని అన్ని రైతుభరోసా కేంద్రాల్లో శనివారం లోగా సీసీ కార్డుల ప్రక్రియ పూర్తికావాలని జిల్లా వ్యవసాయాధికారి సుధాకర్‌రాజు పేర్కొన్నారు. కోవూరులోని రైతుభరోసా కేంద్రంలో శుక్రవారం ఆయన రైతుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సీసీఆర్‌సీ కార్డుల వలన కౌలు రైతులకు అనేక ఉపయోగాలు ఉన్నాయన్నారు. రైతుభరోసా పొందేందుకు సీసీ కార్డులు తప్పనిసరి అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని శనివారం లోగా స్పెషల్ డ్రైవ్ చేపట్టి నూరు శాతం లక్ష్యాలు సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కోవూరు వ్యవసాయ శాఖ సబ్‌డివిజన్‌కు సంబంధించి 2149 సీసీఆర్‌సీ కార్డులను అందించాలనే లక్ష్యంగా నిర్ణయించగా .. ఇప్పటివరకు 963 కార్డులు మాత్రమే అందించారని, మిగిలిన కార్డులు కూడా శనివారం లోగా అందించేలా తగు చర్యలు తీసు కోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఉన్నత ఆశయంతోనే రైతుల కోసం ఈ రైతుభరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విత్తనం మొదలుకుని పంట కోసే వరకు అన్ని దశల్లో రైతులకు ఆర్‌బీకేల సేవలు పూర్తిస్థాయిలో అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, వీపీవోలు చైతన్య, మెహర్నిసా, రైతులు ఉన్నారు.

## మండలంలో 734 మందికి జగనన్న తోడు



**కోవూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో బ్యాంకుల ద్వారా 734 మందికి జగనన్న తోడు ద్వారా లబ్ధి చేకూర్చేలా చర్యలు తీసుకోవడం జరిగిందని వెలుగు ఏపీఎం వెంకటస్వామి తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడులోని ఏపీజీబీ బ్యాంకు ద్వారా పొదుపు మహిళలకు జగనన్న తోడు ప్రొసీడింగ్స్‌ను అందజేశారు. రుణాలు పొందిన వారు సకాలంలో తిరిగి బ్యాంకులకు చెల్లించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీ శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

## వైభవంగా వరలక్ష్మి వ్రతం



**కోవూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ మహాలక్ష్మి అమ్మ వారి దేవస్థానంలో శ్రావణ మాసంలో వచ్చే వరలక్ష్మి వ్రతం సందర్భంగా శుక్రవారం అమ్మవారికి ఆలయ అర్చకులు శ్రీకాంత్ స్వామి ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయ బద్దంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు ఈ పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## 5వ రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు



**కావలి, ఆగస్టు 5 ప్రభాతవార్త** ఎస్సీ వర్గీకరణకు ఈ పార్లమెంటు సమావేశాలలో చట్టబద్దత కల్పించాలని డిమాండ్ చేస్తూ కావలి తహశీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన నిరసన దీక్షల శిబిరం శుక్రవారం నాటికి 5వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మందా వెంకటేశ్వర్లు మాదిగ, పరుసు రమేష్ మాదిగ, అక్కిలిగుంట యేసురత్నం మాదిగ, చేవూరు కిరణ్‌కుమార్ మాదిగ, చింతగుంట సుశీల నాయకత్వంలో మద్దూరుపాడు మాదిగలు పాల్గొన్నారు. చెరుకూరి రమేష్, అక్కిలిగుంట వెంకటేశ్వర్లు, దిలీప్, సుధాకర్, మహేష్, వంశీ, యేబేలు, మోహన్, రాములు, వెంకట రమణయ్య, సుధాకర్, వెంకట్రావులు పాల్గొని మాట్లాడారు.

## అంగన్‌వాడీ కేంద్రాల సేవలు సద్వినియోగం చేసుకోవాలి



కోవూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త : పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న గర్భవతులు బాలి ంతలు ఈ కేంద్రాల సేవలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీప్రసన్న తెలిపారు. కోవూరులోని పడుగుపాడు సెక్టార్ పరిధిలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో గర్భవతులకు అటుకులు, బెల్లం, కర్జూరంతో పాటు పాలు, బలవర్ధకమైన మధ్యాహ్న భోజనం కూడా అందజేయడం జరుగుతుందన్నారు. ప్రతి గర్భవతి, బాలింత కేంద్రానికి వచ్చి ఈ పౌష్టికాహారాన్ని స్వీకరించాలన్నారు. అదేవిధంగా తల్లిపాలల్లో బలవర్ధకమైన పోషకాలతో పాటు పిల్లలకు వ్యాధి నిరోధక శక్తిని పెంచే ఎన్నో ఔషదాలు ఈ తల్లిపాలలో దాగి ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా పౌష్టికాహారంతో చేపట్టిన పలు రకాల వస్తువులను ప్రదర్శనగా ఉంచారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, మహిళా పోలీసులు, ఆయాలు ఉన్నారు.

## కార్పొరేషన్ వెహికల్ షెడ్ వద్ద సిఐటియు నిరసన



**నెల్లూరు కార్పొరేషన్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థలో చెత్తను తరలించే వాహనాల డ్రైవర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నెల్లూరు నగరంలోని పాత మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న వెహికల్ షెడ్ వద్ద డ్రైవర్లు అందరూ నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నెల్లూరు నగర గౌరవ అధ్యక్షులు కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ చెత్త తరలించే వాహనాల డ్రైవర్లు నిరంతరం చెత్తాచెదారాలు, మలినాల మధ్య పని చేస్తున్నారని గుర్తు చేశారు. డ్రైవర్లకు హెల్త్ అలవెన్స్ అమలు చేయకపోవడం సరైన చర్య కాదన్నారు. చాలీ చాలని జీతాలతో బతుకులు ఈడిస్తున్న డ్రైవర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమ్మఒడి, పింఛన్లు, ఫీజు రీఎంబర్స్‌మెంట్, రేషన్‌కార్డులు నిలిపివేయడం దారుణ చర్య అని విమర్శించారు. చనిపోయిన కార్మికులకు ఒక్క రూపాయి కూడా గడిచిన మూడు సంవత్సరాల కాలంలో ఎక్స్‌గ్రేషియా ఇవ్వకపోవడం వైసిపి ప్రభుత్వ వైఖరిని తెలియజేస్తుందన్నారు. ఇష్టానుసరంగా అధికారులు డ్రైవర్లను వార్డులు మారుస్తూ డ్రైవర్లను వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. చట్ట ప్రకారం క్యాజువల్ లీవులు, పండుగ సెలవులు, మెడికల్ లీవులు అమలు చేయాల్సి ఉండగా కార్పొరేషన్‌లో అమలు చేయడంలేదన్నారు. డ్రైవర్లందరికీ ఒకే రకంగా జీతాలు ఇవ్వకుంటే వ్యత్యాసాలు ఉన్నాయన్నారు. తక్షణమే డ్రైవర్ల సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని, లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో డివైఎఫ్ఐ నగర కార్యదర్శి బి.పి.నరసింహా, డ్రైవర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు, ఆర్ఎం సునీల్, సుబ్బు, రమేష్, నాగేశ్వరరావు, శ్రీనివాసులు, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## దౌర్జన్యంగా ఇళ్లను తొలగించటం దారుణం



**నెల్లూరు, ఆగస్టు5 ప్రభాతవార్త- విద్య** బాధితులను ఎటువంటి ప్రత్యామ్నాయంచూపకుండా ఉన్నపళ్లంగా దౌర్జన్యంగా ఇండ్లను పడగొడటం దారుణమని, దీనిని తక్షణం నిలిపివేయ్యాలని సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు డిమాండ్‌చేశారు. ఇండ్లతొలగింపును నిరశిస్తు శుక్రవారం నరగంలోని స్థానిక ఎమార్వో కార్యాలయం ఎదుట బాధితులతోకలిసి ఆందోళణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రియల్‌ఎస్టేట్ వ్యాపారుల కోసం స్దానిక మైపాడురోడ్డు, శ్రీనివాసనగర్, కాలువకట్ట పై ఉండే పేద ప్రజలను వైకాపా నాయకులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. కనీసం బాదితులకు పరిహారం, ప్రత్యామ్నాయం కూడా చూపలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఉన్న పళ్లంగా జేసీబీలను తీసుకువచ్చి ఇండ్లను కూల్చేస్తాం అంటూ బెదిరింపులకు దిగుతూ ఆయా ప్రాంతంలో బయాందోళలను కల్పిస్తున్నారని, వెంటనే అధికారులు స్పందించి న్యాయం చేయ్యాలని కోరారు. కాగా బాదితులు స్థానిక మైపాడుగేటు సెంటర్ నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు చిరంజీవి , మస్తాన్‌బీ, తదితరులు పాల్గొన్నారు.

## తనకు రక్షణ కల్పించి తమ భూమిని కాపాడాలి



**నెల్లూరుటౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త** తనకు రక్షణ కల్పించి తమ భూమిని కాపాడాలని నెల్లూరు రూరల్ మండలం పాతమిట్టపాళెంకు చెందిన దారా శివయ్య ప్రభుత్వ అధికారులను వేడుకుంటున్నాడు. అంబేడ్కర్ న్యాయ హక్కుల పోరాట సమితి ఆద్వర్యంలో స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో శివయ్య మాట్లాడాడు. పాతమిట్టపాళెం బిట్-2లోని 13వ వార్డు పరిధిలో సర్వే నెంబర్ 1026లో 60సెంట్ల ప్రభుత్వ భూమిలో గత 100 సంవత్సరాల నుండి 1.50సెంట్ల భూమిని తమ కుటుంబం సాగుచేసుకుంటూ జీవనం పొందుతున్నామని తెలిపారు. అయితే ఆభూమిలో 0.70సెంట్లకు డి-ఫార ం పట్టాను రెవెన్యూశాఖ మంజూరు చేసిందని 0.50సెంట్ల భూమి తమ స్వాభంలో సాగు చేసుకుంటున్నామని తెలిపారు. తమ భూమిపై కొంత మంది అక్రమార్కులు, రియల్‌ఎస్టేట్ వ్యాపారులు, రౌడీషీటర్లు భూమిని ఖాళీ చేయాలని తమపై దౌర్జన్యానికి దిగుతున్నారని తెలిపారు. రెవెన్యూ, పోలీసు అధికారులు విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని బాధితుడు కోరారు. ఈసమావేశంలో జాలాది శ్రీనివాస, దార రాజు, శివయ్య తదితరులు పాల్గోన్నారు.

## మండలంలో ఘనంగా వరలక్ష్మీవ్రతం

**చేజర్ల, ఆగస్ట్5, ప్రభాతవార్త:** చేజర్ల మండలంలోని అన్ని గ్రామాల్లో ని ఆలయాల్లో మహిళలు శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించారు. శ్రావణమాసంలో వచ్చే ప్రతి శుక్రవారం మహిళలు పూజలు నిర్వహిస్తారు. వరలక్ష్మీవ్రతం రోజు మహిళలు లక్ష్మీదేవి బొమ్మను పెట్టి అందంగా అలంకరించి , నైవేధ్యాలను సమర్పించి ఈ వ్రతాన్ని నిర్వహిస్తారు. వరలక్ష్మీవ్రతం చేస్తే సఖల సౌభాగ్యాలు కలుగుతాయని, గత జన్మలో చేసిన

## చైర్‌పర్సన్‌ని కలిసిన కమిషనర్



బుచ్చి ఆగస్టు 2 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన కమీషనర్ లింగారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి చైర్‌పరర్సన్ మోర్ల సుప్రజని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెకు పుష్పగుచ్చం ఇచ్చారు. ఈ సందర్భంగా సు ప్రజా మాట్లాడుతు నగరాబివృద్ధికి పూర్తి స్దాయిలో కృషి చేయాలని సూచించారు.

## కొండబిట్రగుంటలో ఘనంగా వరలక్ష్మీవ్రతం



**బిట్రగుంట, ఆగస్టు 5 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని స్వామి సన్నిధిలో మహాలక్ష్మి అమ్మవారికి వరల క్ష్మీవ్రతం, సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. సుమారు 400 మంది మహిళలు ఈ కుంకుమార్చన, వరలక్ష్మీవ్రతంలో పాల్గొన్నారు. పాల్గొన్న మహిళా భక్తులకు వెండితో తయారు చేసిన అమ్మవారి చిహ్నాన్ని అందించారు. అనంతరం అన్నదానం, తీర్థప్రసాద కార్యక్రమాలు జరిగాయి. వరలక్ష్మీవ్రతానికి ఉభయ కర్తలుగా చింతా వెంకట శేషారెడ్డి, చింతా వెంకట కృష్ణారెడ్డి, వెంకట దయాకర్‌రెడ్డి దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణ, ధర్మకర్తల మండలి సభ్యులు కొత్తూరు మాల్యాద్రి, అరవ తులసీరాం, కొర్సిపాటి ఓబుల్‌రెడ్డి, దేవస్థాన అర్చకులు వి.సత్యనారాయణాచార్యులు, కళ్యాణచక్రవర్తి, లక్ష్మి నరసింహాచార్యులు పాల్గొన్నారు.

## కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శ్రావణ శుక్రవారం వేడుకలు



**అల్లూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త** అల్లూరు కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా శుక్రవారం సామూహిక వరలక్ష్మీవ్రత కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు నాగార్జునస్వామి ఉదయాన్నే కన్యకా పరమేశ్వరి అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు అనంతరం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం సామూహిక వరలక్ష్మీవ్రతంలో మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం అమ్మవారిని మహిళలు దర్శించుకున్నారు. అలాగే శివాలయం వద్ద వున్న మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం వద్ద సామూహిక వరలక్ష్మీవ్రతం నిర్వహించారు.

## ప్రమాదంలో ఇరువురు వ్యక్తులు మృతి



**ఉలవపాడు, ఆగస్టు5, ప్రభాతవార్త** ఉలవపాడు దక్షిణ బైపాస్ రోడ్డులో జరిగిన ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతిచెందా రు. మోటార్ సైకిల్‌ని ఓ పాలవ్యాన్ ఢీ కొట్టడంతో ఈ ఘటన జరిగింది. రోడ్డుమీదే ఒకరు మృతిచెందగా మరొకరు ఒంగోలు వైద్యశాలలో చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచారు. పోలీసులు కథనం ప్రకారం మండలపరిధిలోని చిన్నపట్టపు పాలెం గ్రామానికిచెందిన వాయిన సాయిరాం(23) ఆయన స్నేహితుడు నాగ భూషన్‌తో కలిసి మోటార్‌సైకిల్‌పై వెళ్తున్నారు. బైపాస్‌రోడ్డులో వారిని పాలవ్యాన్ ఢీకొట్టింది. ఈ ఘటనలో నాగభూషణం అక్కడికక్కడే మృతిచెందారు. తీవ్ర గాయాలైనసాయిరాంను మెరుగైన వైద్యం కోసం ఒంగోలు తీసుకుని వెళ్లారు. ఆయన శుక్రవారం మృతిచెందారు. ఈ ఘటనపై ఉలవపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నాగవరపమ్మకు లక్ష చిట్టి గాజులతో ప్రత్యేక అలంకారం

**కోవూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త :** కోవూరులోని గ్రామదేవత నాగవర పమ్మ దేవస్థానంలో శ్రావణ మాసంలో అమ్మవారికి ప్రియమైన లక్ష చిట్టి గాజులతో ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం అమ్మవారి అష్టలక్ష్మి డాలర్లతో విశేష పూజలను కూడా చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చిన్నారుల మధ్య మేయర్ జన్మదిన వేడుకలు



**నెల్లూరు కార్పొరేషన్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ జన్మదినం సందర్భంగా శుక్రవారం ఉదయం 10 గంటలకు స్థానిక రెవెన్యూ కాలనీలోని విశ్వభారతి అంధుల పాఠశాలలో ఉండే అక్కడి పిల్లలతో కలిసి జన్మదిన వేడుకలను నిరాడంబరంగా జరుపుకున్నారు. చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి వారికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ఈరోజు విశ్వభారతి అంధుల పాఠశాలలో నా జన్మదినమును పిల్లలతో కలిసి జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఆదరణ కోసం ఎదురు చూసే ఇలాంటి చిన్నారుల సమక్షంలో పుట్టిన రోజు వేడుకలను నగర పౌరులు జరుపుకుంటే మధురానుభూతిగా మిగులుతుందని మేయర్ పేర్కొన్నారు. వీలున్నంతలో నిరాశ్రయులను ఆదుకుని ప్రతి ఒక్కరు మానవత్వం చాటుకోవాలని మేయర్ ఆకాంక్షించారు.

## మేయర్‌కు శుభాకాంక్షలు తెలిపిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, ఆగస్టు 5, ప్రభాతవార్త:** నెల్లూరు నగర పాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కమిషనర్ డి.హరిత శుక్రవారం మేయర్ చాం బర్‌కు వెళ్లి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలతో అభినం దించారు. ఇలాంటి సంతోషకరమైన పుట్టినరోజు వేడుకలను ప్ర తి ఏటా జరుపుకుంటూ భవిష్యత్తులో మరెన్నో శిఖరాలు అధి రోహించాలని కమిషనర్ ఆకాంక్షించారు.

## ఘనంగా వరలక్ష్మీ వ్రతం వేడుకలు

**వింజమూరు, ఆగస్ట్5, ప్రభాతవార్త:** వింజమూరు మండలంలో ఘ నంగా వరలక్ష్మీవ్రతం వేడుకలను పలు ఆలయాల్లో ఘనంగా నిర్వ హించారు. నల్లగొండ్ల గ్రామంలోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీ నర్శింహ స్వామి ఆలయ ప్రాంగణం లోను, వింజమూరులో నైరుతీది క్కున కొండపై వెలసియున్న వింజపరమేశ్వరి ఆలయంలోను వరలక్ష్మీవ్రతాన్ని మహిళలు నిర్వహించారు. నల్లగొండ్ల ఆలయ పాలకమండలి చైర్మెన్ అన్నపురెడ్డి మోహన్‌రెడ్డి వరలక్ష్మీవ్రతంలో పాల్గొనే భక్తులకు కావాల్సిన పూజా సామాగ్రిని వెయ్యిమందికి అందజేశారు. నడిమూరు భక్తబృందం వింజేటమ్మ ఆలయం వద్ద భక్తులకు అవసరమైన సామాగ్రిని అందజేశారు. ఆలయ అర్చకులు పరంకుశం సత్యనారాయణాచార్యులతోపాటు తిరుమలతిరుపతి ఆలయ అర్చకులు విష్ణువర్ధనాచార్యులఆధ్వర్యంలో వరలక్ష్మీ వేడుకలను నిర్వహించారు. వరలక్ష్మీదేవి మహిమలను, వ్రతం వలన కలిగే ఫలితాలను వివరించారు. వరలక్ష్మీ వ్రతం ఆచరిస్తే సకల సౌభాగ్యాలు కలుగుతాయని, గత జన్మలో చేసుకున్న పాపాలు తొలగుతాయని, అమ్మవారు ఎల్లప్పుడూ కాపాడుతూ ఉంటారన్నారు. పూజా కార్యక్రమం అనంతరం ప్రసాదాన్ని అందజేశారు. ఆలయ ఇఒ మల్లిఖార్జునరెడ్డి, మాజీ పాలకమండలి చైర్మెన్ లెక్కల పెదమాలకొండారెడ్డి, చినమాలకొండారెడ్డి, దుత్తలూరు జడ్పీటిసి సభ్యులు లెక్కల లక్ష్మీ కాంతమ్మ , పాలకమండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఇనగనూరి పెళ్ళిసందడిలో ఎమ్మెల్యే



**వింజమూరు, ఆగస్ట్5, ప్రభాతవార్త:** వింజమూరు మండలాధ్యక్షుడు ఇనగనూరి మోహన్‌రెడ్డి -రూపకళ దంపతుల కుమార్తె అభిలాష వివాహ నలుగు వేడుకల్లో ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని నూతన వధువును అక్షింతలతో ఆశీర్వదించారు. ఆదర్శవంతమైన నిండునూరేళ్ళు దాంపత్య జీవితాన్ని గడపాలని ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్ , కలిగిరి జడ్పీటిసి సభ్యులు పాలూరి మాల్యాద్రిరెడ్డి, అక్కి భాస్కర్‌రెడ్డి, వింజమూరు మండల వైసిపి మాజీ కన్వీనర్ గువ్వల కృష్ణారెడ్డి, గణపం పెదమాలకొండారెడ్డి, బండి కృష్ణారెడ్డి, మండాది గోవిందరెడ్డి ,సుబ్బారెడ్డి, బసిరెడ్డి జయంతిరెడ్డి, కాటం రవీంద్రరెడ్డి , ఎం.రాజారెడ్డి, దాట్ల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## పూర్ణకుంభంతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం

**వింజమూరు, ఆగస్ట్5, ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీ పరిధిలోని గంగమిట్టలో వేంచేసియున్న శ్రీగంగమ్మతల్లి నూతన ఆలయ ప్రారంభానికి విచ్చేసిన ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు .ఎమ్మెల్యే గంగమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఎమ్మెల్యే అమ్మవారి విగ్రహ ప్రతిష్ట గావించిన అనంతరం నిర్వహించిన యజ్ఞ, యాగాలు, హోమాల కార్యక్రమంలో పాల్గొన్నారు. సర్వాంగసుందరంగా ఆలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికి అమ్మవారి ఆశీస్సులు ఉంటాయని ఎమ్మెల్యేపేర్కొన్నారు. మండల పార్టీ కన్వీనర్ మద్దూ రు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, మాజీ కన్వీనర్ గువ్వల కృష్ణారెడ్డి, అక్కిభాస్కర్‌రెడ్డి, గణపం పెదమాలకొం డారెడ్డి, బండి కృష్ణారెడ్డి, మండాది గోవిందరెడ్డి, వనిపెంట సుబ్బారెడ్డి, బసిరెడ్డి జయంతిరెడ్డి, కాటం రవీంద్రరెడ్డి, మిడదాల రాజారెడ్డి, ఆలయ నిర్మాణ భక్తులు గడ్డం రమణయ్య, దేగామధు, బోయిన రమణయ్య, ముంతా శ్రీనివాసులు, ఆనంగి శ్రీనివాసులు, కలిగిరి సిఐ సాంబశివరావ్ తదితరులు పాల్గొన్నారు.

## కావలి నియోజకవర్గ ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు వుండాలి

**కావలి రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గ ప్రజలకు శ్రీ విజయదుర్గ అమ్మ వారి ఆశీస్సులు ఎల్లవేళలా వుండాలని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి రూరల్ మండలం ఆర్‌సిపాళెంలో శ్రీశ్రీశ్రీ విజయదుర్గ అమ్మవారి ఆస్థాన పీఠంలో వరలక్ష్మీవ్రతం సందర్భంగా శుక్రవారం పీఠం నిర్వాహకులు పత్రి వీరబ్రహ్మయ్య స్వామి ఆధ్వర్యంలో విజయదుర్గ అమ్మవారికి లక్ష కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీనిధి డెవలప్పర్స్ అధినేత వేముల చెన్నకేశవనాయుడు సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యేకి ఆస్థాన పీఠం నిర్వాహకులు పత్రి వీరబ్రహ్మయ్యస్వామి, వేముల చెన్నకేశవనాయుడులు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ఎమ్మెల్యేకి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ఆశ్రమం ఎంతో అభివృద్ది చెందిందన్నారు. ఈ ఆస్థాన పీఠానికి ఇతర దేశాల నుండి, రాష్ట్రాల నుండి, జిల్లాల నుండి భక్తులు రావడం చాలా సంతోషంగా వుందన్నారు. దాతల సహకారంతో ఈ పీఠం ఇంకా అభివృది చెందాలన్నారు. ప్రభుత్వ పరంగా ఈ ప్రాంత అభివృద్ధికి, ఆస్థాన పీఠం అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానన్నారు. ఆస్థాన పీఠం నిర్వాహకులు పత్రి వీరబ్రహ్మయ్య స్వామి మాట్లాడుతూ దాతల సహకారంతో ఈ ఆశ్రమం అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ప్రజల మన్ననలతో మరికొన్ని సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధిస్తారన్నారు. ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి, రియల్టర్ వేముల చెన్నకేశవనాయుడు, మరి కొంత మంది దాతల సహకారంతో ఆశ్రమాన్ని తీర్చిదిద్దడం జరిగిందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో వుండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు షాహుల్ హమీద్, వైసిపి నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల ఆందోళన




**సైదాపురం, ఆగస్టు 5, ప్రభాతవార్త:** చేనేతను నమ్ముకుని జీవిస్తున్న తమను వెల్‌ఫేర్ అసిస్టెంట్ వైఎస్‌ఆర్ నేతన్న నేస్తంకు అర్హులు కారని కావాలనే పేర్లు తొలగించారని మండల పరిధిలోని గ్రిద్దలూరు గ్రామంలోని చేనేత కార్మికులు వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం ఆందోళన చేపట్టారు. చేనేత కార్మికుల వివరాల మేరకు.. తమ గ్రామంలో దాదాపు 30 మంది చేనేత కార్మికులు ఉన్నారని, వైఎస్‌ఆర్ నేతన్న నేస్తం గత మూడేళ్లుగా లబ్దిదారులు పొందుతున్నారని వారు తెలిపారు. అయితే 2022 సంవత్సరానికి నేతన్న నేస్తం పొందేందుకు 30 మంది చేనేత కార్మికుల పేర్లు పరిశీలనలోకి రావడం జరిగిందని తెలిపారు. వెల్‌ఫేర్ అసిస్టెంట్ ఆనంద్ తూతూ మంత్రంగా పరిశీలించి 11 మంది మాత్రమే అర్హులని ఎంపిక చేయడం జరిగిందని, విషయం తెలుసుకున్న తాము ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో ఎంపీడీవో వాణిరెడ్డి అర్హులైన లబ్దిదారులను గుర్తించి నివేదికలు అందించాలని ఆదేశాలిచ్చినా వెల్‌ఫేర్ అసిస్టెంట్ ఆనంద్ పట్టించుకోకుండా గురువారం సాయంత్రం గడువు ముగిసే వరకు విధులకు హాజరు కాకుండా కాలయాపన చేయడంతో తాము నేతన్న నేస్తం పొందలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేతను నమ్ముకుని జీవిస్తున్న తమను కావాలనే వెల్‌ఫేర్ అసిస్టెంట్ ఆనంద్ వైసిపి నేతన్న నేస్తంకు అర్హులు కారని ఉద్దేశపూర్వకంగా తొలగించారని వారు మండిపడ్డారు. అనంతరం వైసిపి మండల నాయకుడు మందపాటి శేషగిరినాయుడు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి చేనేత కార్మికులకు చేదోడువాదోడుగా ఉంటూ వారిని అభివృద్ధి చేసేందుకు ఈ పథకం ప్రవేశపెట్టడం జరిగిందని, కొంతమంది అధికారుల వలన ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని ఆయన తెలిపారు. అర్హులైన లబ్దిదారులకు వైఎస్‌ఆర్ నేతన్న నేస్తం రానీయకుండా నిర్లక్ష్యం చేసి అడ్డుకున్న వెల్‌ఫేర్ అసిస్టెంట్ ఆనంద్‌పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. తాము అధికారంలో ఉండి కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రవేశపెట్టిన సచివాలయంలో సిబ్బంది పనితీరు సరిగా లేనందు వలన ధర్నా చేపట్టాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన చేనేత కార్మికులకు న్యాయం చేయకపోతే సచివాలయాన్ని ముట్టడించి వెల్‌ఫేర్ అసిస్టెంట్‌ను నిర్బంధించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ ఆందోళనలో వైసిపి నాయకులు కంభం విజయభాస్కర్‌రెడ్డి, రామిరెడ్డి వెంకటరమణారెడ్డి, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## సంగం పిఏసిఎస్ అధ్యక్షులుగా పందిళ్ళపల్లి శివకుమార్‌రెడ్డి



**సంగం ఆగస్టు 5 ప్రభాతవార్త** సంగం పిఎసిఎస్ సొసైటీ అద్యక్షులుగా ఉన్న పందిళ్లపల్లి శివకుమార్‌రెడ్డి పదవికాలం మరో ఆరు నెలలు ప్రభుత్వం పొడిగించింది. ప్రభుత్వం త్రిమెన్ కమీటిని ఏర్పాటు చేస్తు పందిళ్లపల్లి శివకుమార్‌రెడ్డిని అద్యక్షులుగా సభ్యులుగా ముత్యాల గురునాధం, నంబూరి వేణులను నియమించింది. ఈ సందర్భంగా త్రిమెన్ కమీటి మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డికి, ఎంఎల్ఏ మేకపాటి విక్రమ్‌కుమార్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నగర కమిటి ఏర్పాటుతో పార్టీ మరింత బలోపేతం



**నెల్లూరు, ఆగస్టు5 ప్రభాతవార్త-విద్య** తమ పార్టీ నెల్లూరు నగర నూతన కమిటీని ఎంపిక చేయటంతో పార్టీ మరింత బలోపేతమైందని జనసేన పార్టీ జిల్లాఅధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని స్థానిక జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యాలయంలో నూతనంగా ఎంపిక చేసిన నగరకమిటి పరిచయ కార్యక్రమంలోఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. నగర అధ్యక్షులుగా ఎంపికైన దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, కమిటి సభ్యులను పుష్పగుచ్చాలు అందించి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రానున్న ఎన్నికల్లో గెలుపేలక్ష్యంగా తమ కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఇందులోభాగంగానే 35మంది సభ్యులతోకూడిన నెల్లూరు నగర కమిటీని పార్టీ అధిష్టానం ఎంపిక చేయటం జరిగిందన్నారు. చిరు అభిమానిగా ఉంటూ ప్రజారాజ్యం, యువరాజ్యం వంటి వాటిల్లో క్రియాశీలకంగా పనిచేసి ప్రస్తుతం జనసేనలో అధికార ప్రతినిధిగా ఉన్న దుగ్గిశెట్టి సుజయ్ ని నగర అధ్యక్షులుగా నియమించటం శుభ పరినామమన్నారు. సుజయ్ సారద్యంలో పార్టీ బలోపేతం అవుతుందనటంలో సందేహం లేదన్నారు. జిల్లాలోని చిరంజీవి అభిమానులతోపాటూ చిరంజీవి యువత, జనసేన నాయకులను అందరిని ఏకతాటిపైకి తీసుకురానున్నామన్నారు. బేషజాలకు పోకుండా అందరనూ కలిసి కట్టుగా పనిచేయ్యాలని పిలుపునిచ్చారు. ఈ నూతన కమిటీల ఏర్పాటుతో పార్టీకి వ్యవస్థ ఏర్పడిందన్నారు. త్వరలోనే పార్టీ అనుభంద సంఘాలు, డివిజన్ల నూతన కమిటీలను అధ్యక్షులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేయనున్నామన్నారు. తమ అధినేత పవన్‌కళ్యాణ్ సిద్దాంతాలను గడపగడపకు తీసుకెళ్లనున్నామన్నారు. వైకాపా ప్రభుత్వాన్ని చూసి ప్రజలు చీదరించుకుంటునా న్నరని, మెన్న అంబట్టి రాంబాబు, అవంతి శ్రీనివాస్, ప్రస్తుతం ఎంపి గోరంట్ల మాధవ్‌ల వెకిలి చేష్టలు, చిల్లర బుద్దుల వలన దేశంలో రాష్ట్ర ప్రతిష్ట దిగజారుతుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను జగన్ పట్టించుకోవటం లేదని దుయ్యబట్టారు. సిపిఎస్ రద్దు, సంపూర్ణ మద్యపానం, జరుగలేదన్నారు. రాష్ట్రంలో మద్యంఏరులై పారుతుందన్నారు. అనవసరపు సంక్షేమాన్ని ప్రవేశపెట్టి ప్రజలను మరింతం అప్పుల పాలు చేస్తున్నారని, వారి జీవనాన్ని మరింతం దుర్భరం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. దీనిని నివారించేందుకు రానున్న రోజుల్లో తమ పార్టీని అందరూ ఆదరించాలని ఆయన కోరారు.

### పార్టీ అభిశృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేస్తా : దుగ్గిశెట్టి సుజయ్‌బాబు

తనపై నమ్మకంతో పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ తనను నగర అధ్యక్షునిగా ఎంపిక చేయటం మరిచిపోలేనని, పార్టీ అభివృద్ధికి తన శక్తివంచన లేకుండా కృషిచేస్తామని జనసేన పార్టీ నెల్లూరు నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పార్టీ ప్రధానకార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తనను నగర అధ్యక్షులుగా ఎంపిక చేసేందుకు కృసిచేసిన పార్టీ జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తననతోపాటూ 35మంది సభ్యులతో కూడిన నగర కమిటీని అధినాయకత్వం ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో నగరంలోని 54 డివిజన్లలో కమిటీలను, అనుభంద సంఘాలను ఏర్పాటుచేయనున్నామన్నారు. పార్టీ కోసం ఆది నుండి కష్టపడి పనిచేసిన వారిని, క్రియాశీలక సభ్యులకు సముచిత స్థానం దక్కుతుందని పేర్కొన్నారు. చిరంజీవి అభిమానినైన తాను జిల్లాలోని మెగా అభిమానులను ఏకతాటిపైకి తీసుకువచ్చి పార్టీకోసం పనిచేసేలా చేస్తామని పేర్కొన్నారు. విద్వేషాలను పక్కనపెట్టి అందరిని కలుపుకుపోతామని స్పష్టంచేశారు. పార్టీకోసం ఎవ్వరైనా కష్టపడవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వ వ్యతిరేఖ వాదులను సైతం కలిసి వారి మద్దతు తీసుకోనున్నామన్నారు. అందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యమౌతుందన్నారు. రానున్న రోజుల్లో ప్రతి డివిజన్, గడపగడపకు వెళ్లి ప్రభుత్వ వైఫలా ్యలను ప్రజలకు అర్థమైయ్యేలా చేయనున్నామని తెలిపారు. కమిటీల్లో యు వతకు, మహిళలను అధిక ప్రాదాన్యమివ్వనున్నామని భవిష్యత్ జనసేనదేన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుగల కిషోర్, ఉపాద్యక్షులు ముత్యాల సాయి , హర్షద్, కొట్టే వెంకటేశ్వర్లు, నాయకులు ప్రశాంత్ యాదవ్, గణేష్, పసుపులేని సుకన్య, తదితరులు పాల్గొన్నారు.

**నూతన కమిటి ఇదే :** 34మంది సభ్యులతో నెల్లూరు నగర జనసేన కమిటీని ఆపార్టీ అధినాయకత్వం ప్రకటించగా నగర అధ్యక్షునిగా దుగ్గిశెట్టి సుజయ్‌బాబు ఎంపికైయ్యారు. ఉపాద్యక్షులుగా ముత్యాలసాయి, అర్షద్ అయూబ్, ప్రధాన కార్యదర్శులుగా మేదురు వరకుమార్, గాదం నవీన, అబ్దుల్ రెహ్మాన్, జుతూరు మహేష్, శర్మ, లు ఎంపికైయ్యారు. కార్యదర్శులుగా ఎగ్గి సురేష్, అలహరి జీవన్, పాదర్ది సుకన్య, తలుపూరి ఉమాదేవి, ఖాధర్‌మస్తాన్, జొన్నలగడ్డ హేమచంద్ర, షేక్.మెయినుద్దీన్, కృష్ణవేణి, అజీజ్, సాయిబాబు, సంయుక్త కార్యదర్శులుగా దాసరి మాధురి, పత్తిరాము, కలాయి చిన్నరాజు, భత్త శ్రీకాంత్, అముదలసు మంత్, యర్రం శెట్టి వాసు, ఉదయ్‌కుమార్, కొల్లు వెంకట కళ్యాణ్, ఉప్పలపాటి రమేష్‌రాజు, నాగేంద్ర బాబు, రిహానా, గంగినేని శ్రావణకుమార్, బాలారావు, రఫీ, జనార్ధనరావు, ప్రసాద్, శరవణ్ లు ఎంపికైయ్యారు.

## బెజవాడ గోపాలరెడ్డికి జెడ్పీ నివాళులు



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 5 ప్రభాతవార్త** ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా రాష్ట్రానికి ఎనలేని సేవలందించిన జిల్లావాసి, డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి జయంతి పురస్కరించుకొని శుక్రవారం జిల్లాపరిషత్ కార్యాలయంలో ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బెజవాడ గోపాలరెడ్డి చిత్రపటానికి జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, సీఈఓ వాణిలు పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. జెడ్పీకి చెందిన అధికారులు, ఉద్యోగులు ఎపాల్గొన్నారు.

## శాశ్వత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి



**కొడవలూరు ఆగస్టు 5 ప్రభాతవార్త :** గడప - గడప వై.ఎస్. ఆర్ ప్రభుత్వం అనే కార్యక్రమమును రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అదేశాలు మేరకు రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గం ఎమ్మెల్యే ద్వారా ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అన్న విషయం పై ప్రభుత్వం చేపటే గొప్ప కార్యక్రమం అని జగన్మోహన్‌రెడ్డికి ప్రజలు ఆశీర్వదం ఉందని, శాశ్వత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమం కొడవలూరు మండలం, దామేగుంట గ్రామ పంచాయితీ నందు శుక్రవారం కోవూరు శాసన సభ్యులు ప్రసన్న కుమార్‌రెడ్డి ,నాయకులు, కార్యకర్తతో కలసి దామెగుంట పంచాయితీలో ఉన్న గిరిజన కాలనీ, హరిజన కాలనీ, కొండాయపాలెం, చలివేంద్రం గ్రామాలలోని ప్రతి కుటుంబం యొక్క గడప - గడపకు వెళ్లి ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు, ఈ 38 నెలల పరిపాలన కాలంలో, రాష్ట్రంలో 33 సంక్షేమ పథకాలకు గాను ప్రజలకు లక్షా యాభై కోట్లు అందించారు అని పేర్కొన్నారు, ఇంలదులో ప్రజల మనస్సును దోచుకున్న సంక్షేమపథకాలలో వాహన మిత్ర, అమ్మఒడి పథకము, వై.ఎస్.ఆర్. మత్సకారుల భరోసా పథకం, వై.ఎస్.ఆర్. రైతు భరోసా పథకం, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, జగనన్న తోడు, జగనన్న కాపు నేస్తం అని వెల్లడించారు. అనేక పథకాలను ప్రజలకు అందిస్తున్న ఘనత భారతదేశ చరిత్రలో ఒక్క జగన్మోహన్‌రెడ్డి దక్కుతుంది అని తెలిపారు. ప్రజలు అభిమానిస్తున్నారు. గడప గడప కార్యక్రమంలో ప్రతి కుటుంబంలో ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలలో ఎదో ఒక్కటి పొంది ఉడటం నిజంగా అయన పరిపాలన ధక్షత ఎంత భాగుందో ప్రజలు మమల్ని అహ్వానించే తీరులో అర్ధం అవుతుంది అన్నారు. ప్రతిపక్షాలు ఓర్వలేక విమర్శలు చేస్తున్నాయేతప్ప. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వేసిన బాటలో వెళ్లినా మాకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు అని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీసిఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు, నాయకుడు రజీత్ కుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, గాల్జ్యోతి, సరోజనమ్మ, దామేగుంట చిమట హరిత, దామేగుంట నాయకులు చిమట శేషగిరి, కొటేమల్లి, తహసీల్ధారు రమాదేవి, ఎంపిడీఓ సుబ్రహ్మణ్యం, ఇఒపిఆర్‌డి నాగరాజు, ఇరిగేషన్ ఎఇ పార్థసారధి, హౌసింగ్ ఎఇ. సురేష్ కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ రమేష్, ఎపిఎం రుక్మిణి, ఎంఇఓ వసంతకుమారి, ఎఓ లక్ష్మీ, ఆర్ఐ మల్లికార్జున్, స్థానిక నాయకులు రామిరెడ్డి రజేష్ రెడ్డి, దేవిరెడ్డి సాయిరెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.